క్లుప్తంగా

బతుకమ్మ ఘాట్ల పరిశీలన



ముత్యంపేటలో బతుకమ్మ నిమజ్జన ఏర్పాట్లు పరిశీలిస్తున్న డీపీవో రఘువరన్

మల్యాల: మల్యాల, ముత్యంపేట గ్రామాలను జిల్లా పంచాయతీ అధికారి రఘువరన్ సందర్శించారు. మల్యాలలోని మత్తడి చెరువు, సూరప్ప చెరువు బతుకమ్మ ఘాట్లతోపాటు ముత్యంపేటలోని బతుకమ్మ ఘాట్లు పరిశీలించారు. ఎంపీవో ప్రవీణ్, కార్యదర్శులు శ్రీకాంత్, స్వప్న, బాబు, రమేశ్, రాజేశ్వర్‌రావు పాల్గొన్నారు.

శాంతియుతంగా నిర్వహించుకోవాలి

బుగ్గారం: బతుకమ్మ వేడుకలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని సీఐ రాంనర్సింహారెడ్డి అన్నారు. గురువారం గోపులాపూర్ గ్రామంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అప్పగింత



సెల్‌ఫోన్ అప్పగిస్తున్న ఎస్సై రవికిరణ్

పెగడపల్లి: మద్దులపల్లి గ్రామానికి చెందిన తోడేటి రాజు అనే వ్యక్తి సెల్‌ఫోన్ పోగొట్టుకున్నాడు. పెగడపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. సీఈఐఆర్ పోర్టల్‌లో వివరాలు నమోదు చేసి సెల్‌ఫోన్‌ను గుర్తించి గురువారం సాయంత్రం రాజుకు అందజేసినట్లు ఎస్సై సీహెచ్ రవికిరణ్ తెలిపారు.

బాధిత కుటుంబానికి అండగా నిలిచిన గ్రామస్తులు



ఆర్థిక సాయం అందిస్తున్న గ్రామస్తులు

మల్లాపూర్: రేగుంటలో బాధిత కుటుంబానికి గ్రామస్తులు అండగా నిలిచారు. గురువారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.1,03,001 ఆర్థిక సాయాన్ని అందజేశారు. గ్రామానికి చెందిన చందనగిరి రాజేశ్(38) ఇటీవల తీవ్ర అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతున్నాడన్నారు. రాజేశ్ భార్య కొద్దిరోజుల క్రితమే క్యాన్సర్‌తో మృతిచెందిందని, ఇద్దరు కుమార్తెలతో కలిసి జీవనం సాగిస్తున్నాడని తెలిపారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న రాజేశ్‌కు అండగా నిలిచేందుకు గ్రామస్తులందరూ ముందుకొచ్చారన్నారు. రూ.1,03,001 నగదును బాధిత కుటుంబానికి అందజేశామని అన్నారు.

అనాథ యువతి చేయూత



దుస్తులు, ఆర్థిక సాయం అందిస్తున్న రచన

కథలాపూర్: తాండ్ర్యాల గ్రామానికి చెందిన పత్రి లక్ష్మి ఇటీవల పాము కాటుతో మృతిచెందగా.. వారి పిల్లలకు స్థానికురాలైన అనాథ యువతి గురువారం ఆర్థిక సాయమందించడం విశేషం. పాము కాటుతో మృతిచెందిన లక్ష్మిది నిరుపేద కుటుంబం. ఆమెకు భర్తతోపాటు కూతురు, కుమారుడున్నారు. గ్రామానికి చెందిన అనాథ యువతి రుద్ర రచన రూ.5వేలు ఆర్థిక సాయం, రూ.2వేల దుస్తులిచ్చింది.

యువత సన్మార్గంలో నడవాలి



బహుమతి ప్రదానం చేస్తున్న కృష్ణారావు

మల్లాపూర్: యువత సన్మార్గంలో నడవాలని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు జువ్వాడి కృష్ణారావు అన్నారు. గురువారం సిరిపూర్‌లో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బద్దం శేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్‌రావు స్మారక మండలస్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ముగింపు వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసి విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. నాయకులు మిల్కి రాజరెడ్డి, ఏలేటి రాజు, ఆకుల ముత్తన్న, మామిడి రాజరెడ్డి, కొత్తూరి గంగారాం, మిల్కి లింగారెడ్డి పాల్గొన్నారు.

మిస్సింగ్ కేసు నమోదు

కోరుట్ల: నాగులపేటలో బుధవారం సాయంత్రం అరె నాగరాజు(40) అనే వ్యక్తి తన మోటార్ సైకిల్‌ను సమీపంలోని ఎస్సారెస్పీ కెనాల్ సమీపంలో వదిలేసి కనిపించకుండా పోయాడని ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. నాగరాజు కొన్ని రోజులుగా ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నట్లు బంధువులు తెలిపారని, ఆయన ఫోన్ స్విచ్‌ఆఫ్ వస్తోందని, మిస్సింగ్ కేసు నమోదు చేసి కెనాల్ వెంబడి గాలింపు చేపట్టామన్నారు.



ధర్మపురిలో బతుకమ్మలతో వస్తున్న మహిళలు



జగిత్యాలలో..



జగిత్యాలలో బతుకమ్మ నిమజ్జనం



జగిత్యాలలో..



సారంగాపూర్: పోతారంలో బతుకమ్మతో మహిళలు, చిన్నారులు



కోరుట్లలో..



మల్యాలలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు

సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా గ్రామాలు పూల వనాలుగా మారాయి. గురువారం జిల్లాలో సద్దుల బతుకమ్మ పండుగ సంబరాలు అంబరాన్నంటాయి. మహిళలు తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలను గ్రామ కూడళ్ల వద్ద ఉంచి సామూహికంగా ఆడిపాడారు. అనంతరం ఆయా గ్రామాల్లో చెరువులు, కుంటల్లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. ఒకరికొకరు వాయినాలు ఇచ్చి పుచ్చుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆయా గ్రామాల్లోని ప్రత్యేకాధికారులు, నాయకులు అన్ని ఏర్పాట్లు చేశారు. పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

– సాక్షి నెట్‌వర్క్



కొండగట్టు: నాచుపల్లిలో..



పెగడపల్లిలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



గొల్లపల్లి: భీరాజీపల్లిలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

ఆడపడుచుల ఆరాధ్య దైవం బతుకమ్మ



ధర్మపురిలో బతుకమ్మ వేడుకలను తిలకిస్తున్న విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

ధర్మపురి: తెలంగాణ రాష్ట్ర ఆడపడుచుల ఆరాధ్య దైవం సద్దుల బతుకమ్మ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారని ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. పట్టణంలో గురువారం రాత్రి నిర్వహించిన బతుకమ్మ వేడుకలను తిలకించారు. మున్సిపల్ కౌన్సిలర్లు సంతోషి, జక్కు పద్మ, నాయకులు ఎస్.దినేశ్, చిలుముల లక్ష్మణ్, నందగిరి గిరిదర్ తదితరులున్నారు.



రాయికల్‌లో బతుకమ్మతో చిన్నారులు



ధర్మపురిలో..



సారంగాపూర్: కొల్వాయిలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



జగిత్యాలలో..



రాయికల్‌లో సెల్ఫీ దిగుతున్న మహిళలు



జగిత్యాలరూరల్: బతుకమ్మ పేర్చుతున్న మహిళలు



జగిత్యాలలో..



కోరుట్ల: బహుమతుల పంపిణీ



రాయికల్: చెర్లకొండాపూర్‌లో బోనాలతో మహిళలు



రాయికల్: వీరాపూర్‌లో బోనాలతో మహిళలు



జగిత్యాలరూరల్: లక్ష్మీపూర్‌లో దుర్గాదేవి అలంకరణలో అమ్మవారు

దుర్గామాత అలంకరణలో అమ్మవారు

జగిత్యాలరూరల్/రాయికల్/కథలాపూర్: నవరాత్రోత్సవాల్లో భాగంగా గురువారం అమ్మవారు దుర్గాదేవి, అన్నపూర్ణదేవిగా దర్శనమిచ్చారు. వీరాపూర్, చెర్లకొండాపూర్ గ్రామాల్లో అమ్మవారికి మహిళలు బోనాలు సమర్పించారు. బోర్నపెల్లి, కుమ్మరిపల్లిలో నేతాజీ యూత్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. మహిళలు కుంకుమ పూజ చేశారు. చింతకుంట, కథలాపూర్ గ్రామాల్లో పూజలు, అన్నదానం కార్యక్రమాలు నిర్వహించారు. మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బోనాలు..

కోరుట్లరూరల్: మండలంలోని యూసుఫ్‌నగర్‌లో భక్తులు దుర్గాదేవికి గురువారం బోనాలు సమర్పించారు. మాజీ సర్పంచ్ తుక్కారాం గౌడ్, స్వాములు పాల్గొన్నారు. మాదాపూర్, పైడిమడుగు, జోగిన్‌పెల్లిలోని దుర్గామాతను జువ్వాడి కృష్ణారావు దర్శించుకున్నారు.



రాయికల్‌లో సంఘమిత్ర సంఘం ఆధ్వర్యంలో దుర్గాదేవి అలంకరణలో అమ్మవారు



రాయికల్: ఆలూరులో కుంకుమ పూజలు



కథలాపూర్‌లో పూజలు చేస్తున్న మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి, నాయకులు

ఆధ్యాత్మికతతోనే ప్రశాంతత

మల్లాపూర్: ఆధ్యాత్మికతతోనే ప్రశాంతత చేకూరుతుందని ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్‌కుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని శ్రీకనకదుర్గాదేవి ఆలయాన్ని సందర్శించారు. స్థానిక కల్యాణ మండపంలో దుర్గాదేవిని దర్శించుకొని పూజలు చేశారు. మల్లాపూర్‌లో శ్రీదుర్గమాత నవరాత్రోత్సవాలను వైభవంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. ఆలయ అర్చకుడు బల్యాపెల్లి కృష్ణప్రసాద్‌శర్మ ఎమ్మెల్యేను సత్కరించి అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు. తహసీల్దార్ వీర్‌సింగ్, మాజీ జెడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, శ్రీకనకదుర్గా కమిటీ సభ్యులు తోట రవీందర్, నాంపల్లి మారుతి, కైర రామాగౌడ్, మ్యాకల సతీశ్, రాజయ్యాచారి తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్‌ను సన్మానిస్తున్న అర్చకులు

కన్నుల పండువగా పార్వతీపరమేశ్వరుల కల్యాణం

రాయికల్: దుర్గ శరన్నవరాత్రోత్సవాల సందర్భంగా కుమ్మరిపల్లి గ్రామంలో పార్వతీపరమేశ్వరుల కల్యాణ మహోత్సవం నేతాజీ యూత్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. అర్చకుడు రామగోపాలచార్యుల ఆధ్వర్యంలో జరిపారు. భక్తులు తిలకించి మొక్కులు చెల్లించుకున్నారు.

వాసవీ మాతకు బోనాలు

మల్లాపూర్: మండల కేంద్రంలోని వాసవీ కన్యకపరమేశ్వరి మాతకు గురువారం మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మహిళలు బోనాలను సమర్పించారు. అర్చకుడు శ్యాంసుందర్‌శర్మ స్థాపిత దేవతమూర్తులకు పంచామృతాభిషేకాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీనివాస్, శివ రాంకిషన్‌గుప్తా, శివశ్రీనివాస్‌గుప్తా, మేడి రాకేశ్, సంగెం శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

యువకులకు సన్మానం

కోరుట్ల రూరల్: పైడిమడుగు, జోగిన్‌పెల్లి గ్రామాల్లో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఉద్యోగాలు సాధించిన ఉపాధ్యాయులు, మిషన్ భగీరథలో ఉద్యోగం పొందిన ఇంజినీర్‌ను కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు శాలువాతో సత్కరించారు. ఏఎంసీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, నాయకుడు రాజం పాల్గొన్నారు.

కోరుట్ల: పట్టణంలోని ఆదర్శ యువసేనా ఆధ్వర్యంలో ఉపాధ్యాయ ఉద్యోగాలు సాధించిన దార సుమన్, మామిడిపెల్లి రామకృష్ణను గురువారం శాలువాలతో సత్కరించారు. అధ్యక్షుడు అజ్మద్, ప్రధాన కార్యదర్శి ఎంఏ ముసావీర్ పాల్గొన్నారు.

మేడిపల్లి: ప్రవాసీ గల్ఫ్ కార్మికులకు తోడ్పాటునందించినందుకు టీపీసీసీ ఎన్ఆర్ఐ సెల్ అధ్యక్షుడు సింగిరెడ్డి నరేశ్‌రెడ్డి, గల్ఫ్ ఎన్ఆర్ఐ అధ్యక్షుడు గుగ్గిళ్ల రవిగౌడ్‌ను భీమారం మండల ప్రవాసీ గల్ఫ్ కార్మికులు గురువారం సన్మానించారు.

మల్లాపూర్: ఇటీవల డీఎస్సీలో టీచర్ ఉద్యోగం సాధించిన కేతావత్ అనితను గురువారం ముత్యంపేటలో గ్రామస్తులు సన్మానించారు. మహేశ్‌రెడ్డి, రఘు, మారు ఆనంద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రతన్ టాటాకు నివాళి

రాయికల్: పట్టణంలో రతన్ టాటాకు గురువారం టాటా ఆల్లై లైఫ్ ఇన్సూరెన్స్ సభ్యుల ఆధ్వర్యంలో నివాళి అర్పించారు. మున్సిపల్ చైర్మన్ మోర హన్మండ్లు మాట్లాడుతూ.. దేశం ఒక మహోన్నత వ్యక్తిని కోల్పోయిందని అన్నారు. ఎస్సై సుధీర్‌రావు, పంచాయతీరాజ్ ఏఈ ప్రసాద్, కౌన్సిలర్ తురగ శ్రీధర్‌రెడ్డి, నాయకులు గుర్రం మహేందర్‌గౌడ్, మ్యాకల రమేశ్, దివాకర్‌రెడ్డి, ఎలిగేటి అనిల్, గట్టు అనిల్, బోడుగం శ్రీకాంత్, మహేందర్, అంబళ్ల సంజీవ్, ప్రేమ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

కోరుట్ల: రతన్ టాటా మృతిపై పట్టణంలోని వర్తక, వ్యాపారులు గురువారం సంతాపం వ్యక్తం చేశారు. స్థానిక కార్గిల్ చౌక్ వద్ద నివాళి అర్పించారు.

మెట్‌పల్లి: రతన్ టాటా మృతిపై కాంగ్రెస్ నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో గురువారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. జెట్టి లింగం , యామ రాజయ్య, తుమ్మనపల్లి రాంప్రసాద్, ఉల్లెందుల రమేశ్, జాజాల రాజగోపాల్, నాయిని సురేశ్ తదితరులున్నారు.



రాయికల్: నివాళి అర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్ హన్మండ్లు, టాటా లైఫ్ ఇన్సూరెన్స్ సభ్యులు

మెట్‌పల్లిరూరల్: జగ్గాసాగర్‌లో గ్రామస్తులు రతన్ టాటా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కథలాపూర్: దూలూర్ గ్రామంలో రతన్ టాటాకు నివాళి అర్పించారు. నాయకులు శ్రీనివాస్, జలందర్, సాయిరెడ్డి, కృష్ణారెడ్డి, నాగరెడ్డి, రవి, మారుతి, నరేశ్, మల్లయ్య, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

వెల్గటూర్: పాశిగామ యువకులు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు కలిసి అంబేడ్కర్ చౌరస్తాలో నివాళి అర్పించారు. మేరుగు మురళి, బందెల ఉదయ్, గంద్ర శ్రీకాంత్‌రావు, మేరుగు నరేశ్, గుమ్ముల వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

దుర్గామాతకు తెప్పోత్సవం



మల్లాపూర్: మండల కేంద్రంలోని దుర్గామాత ఆలయంలో మండపం వద్ద గురువారం శ్రీదుర్గాదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చింది. ఆలయ ప్రధానార్చకుడు బల్యాపెల్లి కృష్ణప్రసాద్‌శర్మ, భక్తులు పూజలు నిర్వహించారు. ఆలయ సమీపంలోని దేవికుంటలో దుర్గామాత ఉత్సవ విగ్రహాలతో తెప్పోత్సవం నిర్వహించారు.

వినూత్న నిరసన



మల్లాపూర్: సిరిపూర్ సహకార సంఘం ఎదుట నిరాహార దీక్ష చేపట్టిన ప్యాక్స్ చైర్మన్ బద్దం అంజిరెడ్డి, పాలకవర్గ సభ్యులు గురువారం 6వ రోజు మోకాళ్లపై నిల్చొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతుల స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణాలు, సంఘానికి చెందిన డబ్బులను సొంతానికి వాడుకున్న మాజీ సీఈవో దుర్వినియోగం చేశాడన్నారు. వైస్ చైర్మన్ దూలూరి సుధాకర్ పాల్గొన్నారు.

గరుడ వాహన సేవ

సారంగాపూర్: బీర్‌పూర్ మండల కేంద్రంలో కొండపై వెలిసిన శ్రీలక్ష్మీనృసింహ స్వామి, అమ్మవారికి గరుడ వాహన సేవ నిర్వహించారు. ఉత్సవ మూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయం చుట్టు ప్రదక్షిణలు చేసి పూజలు జరిపారు.